విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అంగన్‌వాడీల సమస్యలను సీఎం వెంటనే పరిష్కరించాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్

విశాలాంధ్ర-ఈపూరు : గత 19 రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జోక్యం చేసుకొని వెంటనే పరిష్కరించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఈపూర్‌లో అంగన్‌వాడీలు చేపట్టిన ధర్నాకు సంఘీభావం తెలుపుతూ సీపీఐ పల్నాడు జిల్లా ఏరియా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్‌వాడీ అక్కాచెల్లెమ్మలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన వేతనం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని నాలుగున్నర సంవత్సరాలు దాటినా వారి సమస్యను పట్టించుకోలేదని వారి రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలు చేయాలని, రిటైర్ అయిన అంగన్‌వాడీ ఉద్యోగికి రిటైర్ అయ్యే నాటికి ఉన్నవేతనంలో సగం వేతనం పెన్షన్‌గా ఇవ్వాలని, రిటైర్ అయిన తరువాత రూ.5 లక్షలు బెనిఫిట్‌గా ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇవన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో తీర్మానం అయి ఉన్నటువంటి సమస్య లేనని కావున వాటిని పరిష్కరించాలని, అంగన్‌వాడీ యూనియన్ల రాష్ట్ర నేతలు అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికిని ఉలుకు పలుకు లేని పరిస్థితులలో వాయిదాలపైన వాయిదాలు వేస్తున్న నేపథ్యంలో అనివార్యమైన స్థితిలో అంగన్‌వాడీ సమ్మెకు వెళ్లవలసి వచ్చిందని ఆయన అన్నారు. 27వ తేదీ అంగన్‌వాడీల రాష్ట్ర పిలుపుమేరకు స్థానిక నియోజకవర్గ శాసనసభ్యుల ఇళ్ల వద్ద అంగన్‌వాడీల సంఘం తరపున వినతిపత్రాలు ఇచ్చుటకు వినుకొండ శాసనసభ్యులు బ్రహ్మనాయుడు ఇంటి వద్దకు వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారని, రెండు గంటల తర్వాత వచ్చిన ఎమ్మెల్యే అచట ఉన్న అంగన్‌వాడీల వద్ద వినతిపత్రం తీసుకోకుండా అచట ఉన్నటువంటి ప్రజా సంఘాల నాయకులను, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులను దుర్భాషలాడుతూ పోలీసులతో తనతో వచ్చిన వైసీపీ కార్యకర్తలతో నెట్టి వేయించడం జరిగిందని ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. అనేక సమస్యలపై పోరాడి విజయాలు సాధించిన నాయకుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అంగన్‌వాడీల సమస్యలపై వినుకొండలో వారి శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేయుటకు వచ్చి పట్టణంలో అంగన్‌వాడీల సమస్యలపై జరిగిన ఘర్షణ విషయాలు తెలుసుకుని మహిళల పట్ల వామపక్ష నేతలపట్ల ఎమ్మెల్యే దురుసుతనంగా ప్రవర్తించడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికినందుకు ఎమ్మెల్యే శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో నాగేశ్వరరావుని ఏక వచనంతో మాట్లాడి విమర్శించడం వీరు చందాలు వసూలు చేస్తారని విమర్శించడం అవివేకం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి, సీపీఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఈపూరు మండల కార్యదర్శి పూట్ల రామారావు, సత్యానందం

వేల్పూరులో 3న కోల్డ్‌స్టోరేజీ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని వేల్పూరు గ్రామంలో నాబార్డు సహకారంతో శావల్యాపురం సొసైటీ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కోల్డ్ స్టోరేజీని జనవరి 3వ తేదీన ప్రారంభించనున్నట్లు శావల్యాపురం సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేల్పూరులో రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు రూ.6.67 కోట్లతో కోల్డ్ స్టోరేజీని, పక్కనే రూ.78 లక్షలతో వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో మల్టీపర్పస్ గోడౌన్ నిర్మాణాలు చేశామన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహాయ, సహకారాలతో సహకార సంఘం ద్వారా(శావల్యాపురం సొసైటీ ఆధ్వర్యంలో) దేశంలోనే మొట్టమొదటి కోల్డ్ స్టోరేజ్‌ని వేల్పూరులో నిర్మించినట్లు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్, మల్టీపర్పస్ గోడౌన్‌ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధులుగా వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్ననున్నారని, నియోజకవర్గంలోని రైతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

భూమి హక్కు యాజమాన్య చట్టంపై సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-తుళ్లూరు: ఆంధ్రప్రదేశ్ భూమిహక్కు యాజమాన్యం చట్టంను రద్దు చేయాలని, రాజధాని రైతుల బకాయి కౌలును తక్షణమే చెల్లించాలని, రాజధాని పేదల సామాజిక పెన్షన్‌ను హామికనుగుణంగా 5వేలకు పెంచి ఇవ్వాలని కోరుతూ రాజధాని ప్రాంతం తుళ్లూరులో శనివారం సిపిఐ ఆందోళన చేపట్టింది. ఇప్పటికే ఇస్తున్న రూ.2750ల పెన్షన్ ను రూ.6వేలు, వికలాంగులకు రూ 7వేలు ఇవ్వాలని కోరుతూ లైబ్రరీ సెంటర్ వద్ద సిపిఐ,రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ తాడికొండ నియోజక వర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, కార్యవర్గ సభ్యులు జివి రాజు మాట్లాడుతూ భూమి హక్కు యాజమాన్యం చట్టం వలన ప్రజలకు ఒనగూడేదేమిలేదని, సమస్యలు పరిష్కారం కాకపోగా జటిలమౌతాయన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ సత్యానందం, నాగుల్ మీరా వలి, పైర్ల నాగ మల్లేశ్వరరావు,జె నరేష్, కె స్వామి, కంభంపాటి దేవుని దయ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలండర్‌ను మండల విద్యా శాఖ అధికారులు ఎ.శ్రీనివాసరావు, ఎ.రాఘవేంద్ర రావులు ఆవిష్కరించారు. శనివారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి యూనియన్ నాయకులు సుభానీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2024 ఎస్టీయూ నూతన క్యాలెండర్, స్టిక్కర్స్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

5వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-తాడేపల్లి: మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్య లు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరుకుంది. పారిశుధ్య కార్మికులు సమ్మె వల్ల పట్టణంలో పారిశుధ్య పనులు అటకెక్కాయి. ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు యం.రవి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, నీట సరఫరా, వీధి లైట్లు, యు.జి.డి కార్మికులకు స్కిల్డ్, సిమి స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఎం రూరల్ మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పల్లె కృష్ణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి దొంతిరెడ్డి విజయ భాస్కర రెడ్డి, వేముల దుర్గారావు, కొట్టె కరుణాకరరావు, కె.వెంగమ్మ, జి.కొండయ్య, యం.కామాక్షి, జె.రాంబాబు, వనమా షఫీక్, నాని నాయకత్వం వహించారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణలో రవాణా శాఖ సఫలీకృతం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రవాణా శాఖ చేపట్టిన చర్యల వలన జిల్లాలో గతేడాదితో పోల్చితే రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గుముఖం పట్టాయని గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది మొత్తం ప్రమాదాలు 1084 కాగా, అందులో 396 ప్రాణాంతక ప్రమాదాలు కాగా..422 మంది మరణించినట్లు చెప్పారు. మిగిలిని 688 ప్రమాదాలు ప్రాణాంతకం కాదని అన్నారు. ఈ ఏడాది మొత్తం ప్రమాదాలు 965 కాగా..అందులో 338 ప్రాణాంతక ప్రమాదాలు అని, 328 మంది వ్యక్తులు మరణించినట్లు పేర్కొన్నారు. అలాగే రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 9642 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన వారిపై 2497 మందిపై కేసులు పరిమితికి మించి లేకుండా వెళ్తున్న వాహనాలుపై 4343 కేసులు, రిఫ్లెక్టర్లు లేని వాహనాలుపై 1319 కేసులు, పరిమితి మించి సరుకు తీసుకెళ్తున్న వాహనాలుపై 546 కేసులు, హెల్మెట్ లేకుండా వాహనం నడుతునన్న వారిపై 392 మందిపై కేసులు, సీటు బెల్ట్ ధరించకుండా వాహనం నడుపుతున్న 224 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వేడుకల పేరుతో ఇబ్బందులు కలిగించొద్దు

విశాలాంధ్ర-దుర్గి : ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్సై ఎం.శివ ఒక ప్రకటనలో కోరారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేదమని అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగించేలా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని సూచించారు. ముఖ్యంగా యువత ఇటువంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు మండల పరిధిలోని 75 త్యాళ్లూరు జడ్పీ హైస్కూల్లో పదవతరగతి విద్యార్థులకు ఎన్నారై గుత్తికొండ గురవారెడ్డి సహకారంతో అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు హెచ్ఎం అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మార్చి 18వ తేది నుంచి 30వ తేది వరకు జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ముందస్తుగా రెమిడియల్ క్లాస్‌లు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. డిసెంబర్ 5వ తేది నుంచి మార్చి 30వ తేది పరీక్షలు పూర్తయ్యేవరకు పౌష్టికాహారం అందించనున్నట్లు తెలిపారు.

'ఆడుదాం ఆంధ్రా' ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : మానసిక ఉల్లాసంతో పాటు గ్రామీణ ప్రాంత యువకుల్లో ఆరోగ్యాన్ని పెంపొందించుటకు క్రీడలు దోహదపడతాయని ఎంపీడీఓ కె.సమతావాణి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం దుర్గిలోని ఇండోర్ స్టేడియంలో కోలగుట్ల సచివాలయం పరిధిలోని బ్యాడ్మింటన్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు యువతలో స్పూర్తిని నింపుతాయన్నారు. శనివారం మండలంలోని ముటుకూరు-2(కంచరగుంట్ల)లో క్రికెట్, ఓబులేశునిపల్లెలో క్రికెట్, బ్యాడ్మింటన్, అడిగోప్పల-1, 2లో క్రికెట్, వాలీబాల్, దుర్గి-1, 2లో కబడ్డీ, బ్యాడ్మింటన్, ఆత్మకూరులో క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పీఈటీ బండ్ల ప్రసాద్, సెక్రటరీ శివశంకరావు, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత నూతన కమిటీ

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ సారధ్యంలో నియోజకవర్గ తెలుగు యువత కమిటీని శనివారం ప్రకటించారు. అధ్యక్షులుగా చిన్నబోయిన రాఘవరావు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెనిగళ్ల సదాశివరావు, ఉపాధ్యక్షులుగా ముప్పాళ్ళ హనుమంతరావు, సయ్యద్ షేర్ అలీ, బందెల శేషయ్య, అధికార ప్రతినిధులుగా యామగిరి రంజాన్ వలి, గొల్లపల్లి వీరాంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మాలపాటి మహంకాళి రావు, చల్లా పుల్లారావు, దిడ్ల అచ్యుతరావు, ఉప్పు శ్రీహరి, గొర్రెపాటి వెంకటేశ్వర్లు, సెక్రెటరీలుగా దూళ్ళ శ్రీను, వంకాయలపాటి దేవకుమార్, జెట్టి రామచంద్రరావు, సూదిరెడ్డి బ్రహ్మానందం, మేదరమెట్ల శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రాచకుంట్ల గంగాధర్‌లను నియమించారు. తెలుగుదేశం పార్టీలో తెలుగు యువత కీలకమైన కమిటీ అని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేయాలని కన్నా లక్ష్మీనారాయణ కోరారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని ప్రత్తిపాడు శాసన సభ్యులు తాడికొండ నియోజక వర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక అడ్డరోడ్డు సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆమె మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగిందన్నారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సచివాలయ వ్యవస్థను తీసుకురావటం జరిగిందన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని విజ్ఞప్తిచేశారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు అగ్రవర్ణాల పేదలకు వైసీపీ ప్రభుత్వం హయంలో సముచిత న్యాయం జరిగిందన్నారు. 25 మంది మంత్రులలో 17 మంది వెనకబడిన వర్గాలకు చెందిన మంత్రులు నలుగురు ఎంపీలు ఉన్నారని గుర్తుచేశారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించిందన్నారు. సుచరిత గెలుపుకు తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తాడికొండ వైసీపీ అభ్యర్థిగా సుచరితను ప్రకటించిన నేపథ్యంలో ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలు కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాపులకు అందని ద్రాక్షయేనా రాజకీయం

విశాలాంధ్ర-గుంటూరు : కాపు సీట్లపై అన్ని రాజకీయ పార్టీలు క్లారిటీ ఇవ్వాలని టీబీకే, జేఏసీ కాపు రాజకీయ చైతన్య సదస్సులో కాపు నాయకులూ డిమాండ్ చేశారు. శనివారం విజ్ఞాన మందిరంలో జరిగిన కాపు రాజకీయ చైతన్య సదస్సులో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కాపు నాయకులూ పాల్గొన్నారు. టీబీకే, జేఏసీ నాయకులూ దాసరి రాము మాట్లాడుతూ రాష్టంలో అత్యధిక జనాభా కలిగిన కాపులు, బీసీలు మాత్రమే, కానీ అధికారం మాత్రం రెండు కులాలు మాత్రమే తీసుకుంటున్నాయి. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలతో సమానంగా కాపులకు కూడా సీట్లను కేటాయించాలి. రాష్ట్ర వ్యాప్తంగా 40 సీట్లను కేటాయించాలని, మరీ ముఖ్యంగా గుంటూరు, కృష్ణా జిల్లాలో కాపులకు ప్రతిసారి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పీఠం ఎవరైతే మాకు అందిస్తారో వారితోనే మా ప్రయాణం అని అన్నారు. ప్రతి రాజకీయ పార్టీ కాపులను వాడుకుంటున్నారు కానీ కాపుల రిజర్వేషన్ సమస్య తీర్చడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంశెట్టి ఈశ్వర్‌రావు, చందు సాంబశివరావు, కాపునాడు జేఏసీ అధ్యక్షులు అమ్మశ్రీనివాస్, పాకనాటి రమాదేవి, బొక్కిసమ్ శివరామ్, మేకల బాబురావు, కటారి శ్రీనివాసరావు, డాక్టర్ విశ్వేశ్వరరావు, డాక్టర్ శనక్కాయల అరుణ, ఉగ్గిరాల సీతారామయ్య, యర్రగోపు నాగేశ్వరరావు, వడ్రాణం మార్కొండేయులు, వడ్రాణం హరిబాబు, మిరియాల గోపి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగయ్య డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంకు చేరుకున్న వీరు మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం జనవరి 3వ తేది నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. గతంలో ఈ నెల 27 తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించామని, అయితే చర్చల నేపథ్యంలో తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలిపారు. చర్చలు విఫలమైన నేపథ్యంలో తిరిగి జనవరి 3వ తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని వివిధ మునిసిపల్ కార్పొరేషన్, పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, పర్మినెంట్, పారిశుధ్య, ఇంజనీరింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు, స్కూల్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయిలెట్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.

పర్మినెంట్ పారిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికుల జీపీఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదాలు వేయకుండా సత్వరం చెల్లిం చాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లు విధులలో మరణిస్తే రూ.30 లక్షలు ప్రమాదం జరిగితే రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవుల పోతురాజు, పెద్ద నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైసీపీ అవినీతిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి : జీవీ

విశాలాంధ్ర వినుకొండ : ప్రజా వ్యతిరేక వైసిపి ప్రభుత్వం దుర్మార్గాలు, అవినీతి, అక్రమాలను ప్రతి టిడిపి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు టిడిపి శ్రేణులను కోరారు. శనివారం స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో జరిగిన టిడిపి నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశానికి జీవి హాజరై మాట్లాడారు. సైకో పాలనతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని వారికి నమ్మకం కలిగించాల్సిన బాధ్యత టిడిపి శ్రేణులపై ఉందన్నారు. జనసేన టిడిపి పొద్దుతో సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంటికి పోవటం ఖాయమని, ఓటమి భయంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దొంగ ఓట్లు చేరిస్తున్నారని వాటిని అరికట్టేందుకు టిడిపి కార్యకర్తలు పోరాటం చేయాలన్నారు. టిడిపి జనసేన పొత్తు ఉండకూడదని నాలుగున్నర ఏళ్లగా జగన్ రెడ్డి చేసిన ప్రయత్నం నెరవేరలేదని, ఇరు పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు పేటీఎం బ్యాచ్ పనిచేస్తుందని అలాంటి యుక్తులను తిప్పి కొట్టాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి వైసిపి అక్రమాలను దుర్మార్గాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ యాదవ్, మాదినేని ఆంజనేయులు,తిరుమల శెట్టి బాలయ్య, జరపాల గోవింద నాయక్,టీడీపి నాయకులు టౌన్ సౌదాగర్ జానీ భాషా పి.వి సురేష్ బాబు, పత్తి పూర్ణచంద్రరావు, వంకాయలపాటి పేరయ్య, పెమ్మసాని నాగేశ్వరరావు, పెసల వెంకటనారాయణ, అరికట్ల వాసుదేవరెడ్డి, భచ్చు అంజి రెడ్డి,ముత్తినేని ఏడుకొండలు, మక్కెన కొండలు కర్నాటి వెంకటరెడ్డి, మద్దుకురి రాంబ్రహ్మం,వజ్రాల కృష్ణారెడ్డి, ముండ్ర సుబ్బారావు సోంపల్లి బ్రహ్మయ్య, అయినాల కోటేశ్వర రావు,రాపర్ల జగ్గారావు పాల్గొన్నారు.

3నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర వినుకొండ : వినుకొండ మునిసిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి శివయ్య స్తూపం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: "నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మున్సిపల్ కార్మికులు చేస్తున్నటు వంటి పనిని మరి ఎవరు చేయరని, వారి కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్న పుణ్యమే అని నేను అధికారంలోకి రాగానే మీ సమస్యలన్నీ పరిష్కరించి సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం రూ.26000 ఇస్తానని కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. జనవరి మూడో తారీకు నుండి మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలోకి వెళ్ళటం జరుగుతుందని బూదాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు సంపెంగుల రాజు, రాసిపూడి ఏసు పాదం, కంచర్ల కోటేశ్వరావు, సాయి, దేవమ్మ, ఆలిసమ్మ, నాగరాణి, సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరుస్తున్న విశాలాంధ్ర తెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ ఆకాంక్షించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విశాలాంధ్ర క్యాలెండర్‌ని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటి చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్యలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని నిజాయితీగా, నిర్భయంగా సేకరిస్తూ, ప్రజా సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తూ, కార్మిక, కర్షక, బాధితులకు అండగా ఉంటూ అక్షరాల ద్వారా వారికి అందాల్సిన హక్కులు తెలియజేస్తూ సామాన్య ప్రజల గుండె చప్పుడుగా విశాలాంధ్ర దినపత్రిక నిలిచిందన్నారు. శావల్యాపురం సొసైటి చైర్మన్ నాగులపాటి చెన్నయ్య మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో విశాలాంధ్ర దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతూ సమస్యల పరిష్కారంలో తనవంతు కీలకపాత్ర పోషిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర స్వామి, ప్రసాద్, పెద్ద బ్రహ్మం, తుమాటి రవి, శావల్యాపురం విశాలాంధ్ర రిపోర్టర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణంలో లోన్లు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి.లక్షల రూపాయలు పేద ప్రజల వద్ద నుండి వసూలు చేసి ఉడయించిన. రవి కృష్ణమాచారి అనే మోసగాడిని వెంటనే పట్టుకొని పేద ప్రజలకు డబ్బులు ఇప్పించ వలసినదిగా పోలీస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము కోరారు. వినుకొండ పట్టణంలో కొత్తపేట. గీతాంజలి స్కూల్ పక్కన ఉన్న కాంప్లెక్స్ ఒక షాపులో రవి కృష్ణమా చారి అనే వ్యక్తి కొంతకాలం నుండి నెట్ పాయింటును నిర్వహిస్తూ ఉన్నాడని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కోసం లోన్లు అప్లికేషన్లు అంటూ 1000, 2000, 5000 వరకు కూడా వసూలు చేయడం జరిగింది. మరికొందరికి వ్యక్తిగత లోన్లు కూడా ఇప్పిస్తానని బ్యాంక్ అధికారులు తనకు బాగా తెలుసు అని మాయ చేసి. 50 వేల వరకు కూడా ఒక్కొక్క వ్యక్తి నుండి వసూలు చేశాడని తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి బాధితులు తనను సమస్య పరిష్కారం కోసం అండగా ఉండమని కోరుతున్నారని తెలిపారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర శాఖ రూపొందించిన డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను లకలూరిపేట మండల విద్యా శాఖాధికారి కే లక్ష్మి శనివారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సంఘం గత 77 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు సంక్షేమం పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా అన్ని విషయాలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ డైరీలో సర్వీస్ వివరాలు, పీఆర్సీ వివరాలు, డీఏ వివరాలు, ఏపిజీయల్ అంశాలను వివరంగా అందించడం జరిగిందని, అన్ని జివోలు పొందుపరచడం జరిగిందని అన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే కోటేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలకు మాతృక అని అన్నారు. పోరాటాలు ఉద్యమాల ద్వారా అనేక సమస్యలకు పరిష్కారాలను సాధించిన ఏకైక సంఘం ఎస్టియూ అన్నారు. జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జమీర్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, వి నాగ మల్లేశ్వరాచారి, ఎం చిన వేంకట స్వామీ, పి సాగర్ బాబు, టి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

19వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర వినుకొండ : అంగనవాడి సమ్మె శనివారానికి 19వ రోజుకు చేరాయి. కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రాయల శ్రీనివాసరావు పాల్గొని సంఘీభావం తెలిపారు వెన్నపూస వాగునందుగల అంగనవాడి కేంద్రాలు తాళాలు పగల కొడుతున్న సెంటర్ దగ్గరికి వెళ్లి సూపర్వైజర్స్ సెంటర్స్ తాళాలు పగలగొట్టడం డిపార్ట్మెంట్ వాళ్ళ చేత పని చేయిస్తామని ఆ విధానం సరికాదని మాట్లాడడం జరిగింది. అలాగే తరువాత సచివాలయాలకు వెళ్లి అడ్మిన్స్‌కి మా సమస్యలు చెప్పి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, అంగలకుదురు ఆంజనేయులు బండి. కోటయ్య ,అంగనవాడి జిల్లా కోశాధికారి ఏ యల్.ప్రసన్నకుమారి, సెక్టార్ లీడర్స్ మున్ని, విజయ కుమారి, పి ఉమాశంకరి కృష్ణకుమారి, నాగజ్యోతి, డి. బీబులు, నిర్మల, శ్రీదేవి తిరుమల దేవి మధ్యాహ్న భోజనం అధ్యక్షురాలు తిరుమల లక్ష్మి, తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

2 నుంచి ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో జనవరి 2 నుంచి ఫిబ్రవరి 27వ తేదీ వరకు రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ కె.సమతావాణి అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ సమతావాణి రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం షెడ్యూల్ విడుదల చేశారు.

ఎస్టీయూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్లపాలెం : ఉపాధ్యాయుల సమస్యలపై ముందుండి ఎస్టీయూ పోరాడుతుందని మండల విద్యాశాఖాధికారిణి ఎన్. విజయశ్రీ అన్నారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మండల శాఖాధికారిణి ఎన్.విజయశ్రీ 2024 నూతన సంవత్సర ఎస్టీయూ క్యాలెండర్, డైరీ, గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించాలన్నారు.ఎస్టీయూ కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు మాట్లాడుతూ 11వ పీ.ఆర్.సి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి బి.సుబ్బారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగరాజు, సీనియర్ నాయకులు కె.బుజ్జిబాబు, ఆర్. అప్పారావు, బి. శ్రీనివాసరావు, ఏ.సంగీత బాబు, డి.ఆదినారాయణ, వి.శ్రీనివాసరావు, పీడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్ల వినతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తమ డిమాండ్ల సాధన కోసం మండలంలో అంగన్వాడీల నిరవధిక నిరసన గత 19 రోజులుగా సాగుతున్నది. ఈ సందర్భంగా అంగన్వాడీలు పట్టణంలోని వార్డు సచివాలయాల,మండలంలోని గ్రామ సచివాలయంల ఎడ్మిన్‌లకు వినతి పత్రాలు సమర్పించారు. చీరాల తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన దీక్షలు కొనసాగించారు. మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరి కారణంగా తాము, గర్భిణీలు,బాలింతలు,చిన్న పిల్లలు అందరూ కూడా నష్ట పోతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం తమ న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర- పర్చూరు: అమెరికాకు చెందిన ఏకం సంస్థ డాక్టర్ సాయిలక్ష్మీ బలిజేపల్లి జ్ఞాపకార్థం నూతలపాడులోని ఆశ్రయ, ఇడుపులపాడులోని ఆసరా వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు శనివారం విందు భోజనం ఏర్పాటు చేసి విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులచే దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులచేత తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకొంటామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల స్థాయినుండి సేవాదృక్పథం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మీ ఏకం సంస్థ వారికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో భవనం సాయి యజ్ఞారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

తెలుగు మహాసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ఉత్సవ కమిటీ సంచాలకులు పిడపర్తి పేరిరెడ్డి తెలిపారు. స్థానిక వైఆర్ హైస్కూలులో శనివారం తెలుగు మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జనవరి 5వ తేది నుండి 7 వరకు జరిగే రెండవ అంర్జాతీయ తెలుగు మహాసభలను అధికంగా హాజరుకావాలని కోరారు. తెలుగు వైభవాన్ని సాటే పుస్తక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. చీరాల ఉపవిద్యాశాఖాధికారి ఆర్.శ్రీనివాసులు, హెచ్ఎంలు ఈదర రాజశేఖర్, జి.వసుంధర, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర -పర్చూరు: రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం తెలిపారు. స్థానిక పరివర్తన భవనం నందు శనివారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గం సమావేశం జరిగింది. జేడీ శీలం మాట్లాడుతూ రాష్ట్రంలో రాజధాని లేని పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరిశ్రమలు లేని రాష్ట్రంగా, నీటి ప్రాజెక్టులు శూన్యమని, యువతకు ఉద్యోగాలు లేవని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తోట శివనాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, నాయకులు శ్రీపతి ప్రకాష్, జూపూడి మార్కు, సంపత్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి, దొనేపూడి దేవరాజు, బాషా, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి అంగన్వాడీలు వినతి

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపుడి గ్రామంలోని 7 అంగన్వాడి సెంటర్ల కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని యద్దనపూడి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అంగన్వాడీలు జీతాలను పెంచాలని, గ్రాడ్యుయేట్ ఇవ్వాలని, సమ్మెలో ఉన్నందున ఇతరులచే అంగన్వాడి సెంటర్లను తెరిచి విధులను నిర్వర్తించరాదన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బాచిన హేమలత, ఏ.దేవరాణి, టీ.విజయ, అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధ నగ్న నిరసన

విశాలాంధ్ర -పొన్నూరు: పొన్నూరు పట్టణం మున్సిపల్ కార్మికులు శనివారం 5వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష శిబిరంలో పురుషులు అర్ధనగ్న నిరసన చేపట్టి తమ హక్కులు సాధించే వరకు ఉద్యమం ఆపమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. న్యాయమైన హక్కులను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేశారు. సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు భూషమ్మ, మంగమ్మ, నాయకుడు నిమ్మకూరు రమేష్ బాబు పాల్గొన్నారు

ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ న్యూఇయర్ సందర్భంగా మద్యం సేవించి వాహనాలను నడిపిన బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని, బైక్‌ల సైలెన్సర్‌లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ వాహనాలను నడిపితే వాహనాలను సీజ్ చేసి వాహన చోదకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గుంపులు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేయటం పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి నమోదైన కేసులతో నూతన సంవత్సరంలో అడుగు పెడతారో నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను ఛేదించాలనే లక్ష్యంతో నూతన సంవత్సరంలో అడుగుపెడతారో దృష్టిలో ఉంచుకొని యువత శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బంది కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైన్ షాప్‌లు, బార్‌లు, రెస్టారెంట్లు, ఇతర దుకాణాలు, హోటళ్ళు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

3న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐ.యన్.టి యుసి.టి.యన్‌టియుసి, ఇతర స్వతంత్ర కార్మిక సంఘాలు అన్ని జాయి ంట్ యాక్షన్ కమిటీగా రాష్ట్రవ్యాప్తంగా జనవరి 3వ తేదీ నుండి మున్సిపల్ కార్మికుల ప్రధాన సమస్యలపై నిరవధిక సమ్మె కొనసాగించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు.జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మానం ప్రకారం రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కేంద్రాలలో ధర్నాలు, ర్యాలీలు జరిపి కార్మికులను చైతన్యం చేయడం,ప్రజలకు సమ్మె చేయవలసిన అవసరం తెలియజేశామని చెప్పారు. మున్సిపల్ కార్మికులకు ప్రధాన డిమాండ్‌లైన ఏళ్ల తరబడి పని చేస్తున్నటువంటి మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చి అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం నిర్ధారించినట్లుగా ప్రతి ఒక్కరికి రూ. 26 వేలు జీతం ఇవ్వాలని, మెడికల్ అలవెన్సులు తప్పక ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులతో పాటుగా ఆప్కాస్ కార్మికుల కూడా చెప్పులు, కొబ్బరి నూనె ,సబ్బులు ఇతర అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పియఫ్‌లో ఉన్న తప్పులను సరి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. కార్మికుల ప్రధాన సమస్యలపై ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం అయినందున తప్పనిసరి పరిస్థితుల్లో జనవరి 3వ తేదీ నుండి మున్సిపల్ కార్మికులందరూ కూడా జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెకు వెళ్లాలని రేపల్లె మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటి యుసి జిల్లా కార్యదర్శులు బిక్షాలు,జేబీ శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు సింగరకొండ, ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ మెంబర్ బెజ్జం ముఖర్జీ ,రేపల్లె సీనియర్ నాయకులు కే.రమేష్ మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల దీక్షలకు జనసేన నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ధ్వజమెత్తారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న దీక్షలకు జనసేనపార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత 19 రోజులుగా అంగన్వాడీలను వేదింపులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలు పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇసుక,మద్యం మాఫియాల ద్వారా కోట్లు కొల్లగొట్టిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించక పోవటం సిగ్గుచేటన్నారు.కార్యక్రమంలో ధోనీసేన నాయకులు చక్రి,అసోసియేషన్ నాయకులు జి.నాగమల్లేశ్వరమ్మ, కనకదుర్గ, అరుణశ్రీ, వాణి, సునీత,దేవమణి ఎఐటియుసి నాయకులు పి.నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నో యాక్సిడెంట్ డే సమర్థవంతంగా అమలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లాలో నిర్వహించే నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవం తంగా నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా,బ్లాక్ స్పాట్స్‌లలో పోలీస్ సిబ్బంది,అధికారులు విధులు నిర్వహిస్తూ రోడ్డు భద్రత నియమాలు,మోటారు వాహనాల చట్టల గురించి వాహన చోదకులు,ప్రజలకు అవగాహన కల్పించారు.హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఓవర్ లోడ్, ట్రిపుల్ రైడింగ్‌లో వాహనాలను నడపడం వలన రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు.మైనర్లు వాహనం నడుపుతూ ఏదైనా రోడ్డు ప్రమాదానికి కారణమైతే వాహనాన్ని నడిపిన మైనర్‌తో పాటు వాహన యజమానిని కూడా ముద్దాయిగా పరిగణించవలసి వస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పోలీసు అధికారులు సూచించారు.

హామీలను వెంటనే నెరవేర్చాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వా ఓనికి రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద 19 రోజుల నుంచి జరుగుతున్న అంగన్‌వాడి కార్యకర్తల సమ్మె శిబిరాన్ని బీసీ సంక్షేమ సంఘం నేతలు శనివారం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ సూచనల మేరకు మద్దతు తెలుపుతున్నామన్నారు. జిల్లా కార్యదర్శి మారం రవికుమార్ మాట్లాడుతూ చిన్నారుల ఆలనా పాలనను చూసుకునే అంగన్‌వాడి కార్యకర్తలు,ఆయాలకు జీతాలు పెంపుపై నిర్లక్ష్యం తగదన్నారు.జిల్లా న్యాయ సలహాదారుడు నటరాజన్ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించడంలో ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.పిల్లల పరయవేక్షణ బాధ్యతే ఎంతో భారమైందని పేర్కొన్నారు.ఆ భారానికి మించి ప్రతిదీ ఫోటో క్లిప్పింగ్లు పెట్టాలని, సమావేశాలకు, సర్వేలకు వారిని తిప్పుతూ వారి సమయం అంతా ఒత్తిడితో పని చేపించటం సరికాదన్నారు.యువజన పట్టణ అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్ మాట్లాడుతూ చిన్నారుల ఆటపాటలతో వారిని విద్య అభ్యాసంలో ప్రాథమికంగా అడుగులు వేయించడంలో అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ ఎంతో అవసరమైనదని తెలిపారు.ఆ కేంద్రాలను నిర్వహించేటువంటి కార్యకర్తల డిమాండ్లపై తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమములో బీసీ సంక్షేమ సంఘం నేతలు మారం భాను పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ సామర్థ్యం పెరిగేలా అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : సమస్యలను పరిష్కారించుకుని బీఎస్ఎన్ఎల్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లే ప్రణాళికలతో అధికారులు కృషి చేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దిశా నిర్దేశం చేశారు. మరిన్ని బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ టవర్‌లు పెంచి నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పల్నాడులో సిగ్నల్స్ పెరిగేలా మరింత దృష్టి సారించాలన్నారు. గుంటూరు చంద్రమౌళి నగర్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన గుంటూరు జిల్లా 3వ టెలిఫోన్ అడ్వైజరీ కమిటి సమావేశానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షత వహించారు. సిగ్నల్ సామర్థ్యం పెంచితేనే ప్రజలకు ఈ నెట్‌వర్క్‌పై నమ్మకం కలుగుతుందన్నారు. సమస్యలు తెలిపితే కేంద్రం వద్ద తన వంతు కృషి చేస్తానని ఎంపీ అన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 729 టవర్‌లలో 104 మాత్రమే 4జి సర్వీస్‌గా ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని టవర్‌లు 4జిగా మారేలా చూడాలని, అదనపు టవర్‌లు ఏర్పాటు ప్రణాళికలు అందించాలన్నారు. కేంద్రం బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అభివృద్ధికి దేశ వ్యాప్తంగా రూ.89 వేల కోట్లని మంజూరు చేసి ప్రోత్సాహం ఇస్తుంటే.. అధికారులు ఎందుకు అభివృద్ధి బాటలో ఉండటం లేదని ఎంపీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ప్లానింగ్ శ్యామ్ ప్రసాద్, డీజీఎం ఆపరేషన్స్ వెంకటేశ్వరరావు, ఏజీఎం అడ్మినిస్ట్రేషన్, ఈబీ అండ్ మార్కెటింగ్ ప్రసన్న కుమార్, బీఎస్ఎన్ఎల్ గుంటూరు జనరల్ మేనేజర్ శ్రీధర్, టెలికం అడ్వైసరీ కమిటీ మెంబెర్స్ కోటేశ్వరరావు, రవీంద్ర రెడ్డి, ఉదయభాస్కర్, కాకర్ల వెంకటేశ్వర్‌రావు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేకాట కోడిపందాలు నిర్వహిస్తున్న జూదరుల అరెస్ట్

విశాలాంధ్ర - రేపల్లె : కోడి పందేలు పేకాట నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై అబ్దుల్ రజాక్ హెచ్చరించారు. మండలంలోని రాజుకాల్వ గ్రామంలో కోడి పందాలు వేస్తూన్న ముగ్గురు వ్యక్తులని ఒక కోడిపుంజు రూ.960 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంగడిపాలెం పంచాయతీలోని మృత్యుంజయపాలెంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.700 జూదరులను అదుపులోనికి తీసుకున్నట్లు చెప్పారు. గ్రామాల్లో జూద క్రీడలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో సాంప్రదాయ ముసుగులో కోడిపందాలు నిర్వహించేవారు కటకటాలు లెక్కించక తప్పదని ఎస్సై అబ్దుల్ రజాక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిలో నారా లోకేష్ పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం సాయంత్రం తాడేపల్లిలో పర్యటించారు. ప్రముఖుల ఆత్మీయ సమావేశం పర్యటనలో భాగంగా క్రైస్తవ మతపెద్ద కేకే రవికుమార్ నివాసానికి వెళ్లి సమావేశమై మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తీరు మారని కౌన్సిల్

- సమస్యల ప్రస్తావన ఊసే ఉండదు
- చాయ్ బిస్కెట్‌తో కౌన్సిల్ సమావేశం ముగింపు
- అరగంటలో ముగిసిన కౌన్సిల్ మీటింగ్

విశాలాంధ్ర - రేపల్లె : సంవత్సరాలు మారినా మేము మారం మా కౌన్సిల్ మారదు. వచ్చామా.. చాయ్ బిస్కెట్ తీసుకున్నామా.. వెళ్ళామా ఇది వరస.పట్టణ సమస్యల ప్రస్తావన ఉండదు అభివృద్ధిపై అడిగేవారు అసలే ఉండరు..అంతా అధికార పక్షమే. షెడ్యూల్ ప్రకారం కౌన్సిల్ జరుగదు, పడిగాపులు పడాల్సిందే. ఎంతసేపు ఉన్న పట్టుమని పదినిమిషాలు కూడా కౌన్సిల్ జరగదు.ఇది పురపాలక కౌన్సిల్ సమావేశాల తీరు.పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం లేదు.పట్టణ అభివృద్ధిపైన చర్చలు లేవు, సీజనల్ యాక్షన్ ప్లాన్ అమలు చేయరు, జాగ్రత్, చర్యలపై ప్రణాళికలు అవేమి పట్టవు, అజండాలో ఉన్న అంశాలు,వాటిలో ఉన్న లోటుపాట్లు పరిశీలించాల్సిన అవసరం లేదు,అంతా అధికార పక్షమే అజండాలో ఎం ఉన్న ఒకే చెప్పాల్సిందే ఇది రేపల్లె పురపాలక సంఘం కౌన్సిల్ తీరు.పురపాలక సంఘ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన శనివారం జరిగింది.ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం జరగవలసి ఉండగా ఆలస్యంగా 12 గంటలు దాటాక జరిగింది. అజండాలో తెలిపిన విధంగా మున్సిపల్ అధికారులు కౌన్సిల్ సమావేశ మందిరంలోనికి చేరుకున్నారు. మరో 10 నిమిషాలకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిల్ హాల్లోనికి వచ్చారు.పురపాలక సంఘంలోని 28 వార్డుల్లో 26 మంది అధికార పార్టీ సభ్యులు ఉండగా, ఇద్దరు ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఉన్నారు. ప్రతి నెలా నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో అధికార పార్టీ కౌన్సిర్లలో అత్యధికంగా దుమ్మా కొడుతుండటం గమనార్హం. వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథగుప్త 48 అంశాలను సభ్యులు ఆమోదించినట్లు ప్రకటించి సమావేశం ముగిసిందన్నారు.దీంతో కాలక్షేపం కోసం కౌన్సిల్ మీటింగ్ వచ్చినట్లు ఉందని,ప్రతిపక్షం లేకపోతే ప్రేక్షక పాత్రేనా,చాయ్ బిస్కెట్‌తో అజండాకు ఆమోదమా అంటూ కౌన్సిల్ హాల్ నుండి సభ్యులు బయటకు వచ్చారు. కేవలం అరగంటలోనే సమావేశం ముగిసింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి,డిఈ శివరామకృష్ణ, ఏఈ రోహిణి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బాపట్ల ఎమ్మెల్యే టికెట్ కోన రఘుపతికి ఇవ్వొద్దు

- జడ్పీటీసీ గోవతోటి సురేఖ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : రాబోయే ఎన్నికల్లో బాపట్ల ఎమ్మెల్యే టికెట్ స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతికి ఇవ్వద్దని పిట్టలవానిపాలెం జడ్పీటీసీ గోవతోటి సురేఖ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన పిట్టలవానిపాలెం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కోన రఘుపతి దగ్గరకు ఎన్నిసార్లు వెళ్లిన చూద్దాం, చేద్దాం అతి తెలివి ప్రదర్శించకండి అంటూ మమ్మల్ని అనేక సార్లు అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము వైసీపీ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలమన్నారు.కోన రఘుపతికి మరల బాపట్ల టికెట్ కేటాయిస్తే మొదటగా ఓడిపోయేది బాపట్ల నియోజకవర్గమే అన్నారు. కార్యకర్తల కోరిక మేరకు కాకుండా వైసీపీ అధిష్టానం మొండిగా ప్రవర్తించి కోనకు టికేట్ ఇస్తే సహకరించేది లేదని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భర్త గోవతోటి విజయ్,మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బాపట్ల అసెంబ్లీ టికెట్ రెడ్డి సామాజికవర్గానికి కేటాయించాలి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల అసెంబ్లీ సీటు రాజకీయ పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించాలని ఓసి రెడ్డి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జి.కరుణాకర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని రధంబజార్ లోని యాత్రి నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 36,000కు పైగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయన్నారు. ఎక్కుశాతం ఓరుగంటి రెడ్లు ఉన్నారని తెలిపారు. గతంలో అనేకసార్లు బాపట్ల రెడ్లు ఎమ్మెల్యేలుగా గెలవడం జరిగిందనే పేరుతో రెడ్లకు అన్యాయం చేయవద్దని ప్రధాన రాజకీయ పార్టీలను ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 4 జిల్లాల్లో 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓరుగంటి రెడ్లు అత్యధిక శాతం ఉన్నారని తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు కల్పించే 10 శాతం రిజర్వేషన్లు పొందే ందుకు ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్స్ జారీ చేసే నిబంధనలు సరళీకృతం చేయాలని కరుణాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఓరుగంటి రెడ్లకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓసి రాష్ట్ర యూత్ అధ్యక్షుడుజి. గోవిందరెడ్డి, బసవ పున్నారెడ్డి, కళ్ళం హరినాథ రెడ్డి, భోగి రెడ్డి రమేష్ రెడ్డి, దండి కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మాజీ ఎంపీటీసీ కోటేశ్వరరావుకు ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర - బాపట్ల : రేపల్లె ప్రాంతంలో సిపిఐ సీనియర్ కమ్యూనిస్టు నాయ కులు మాజీ ఎంపీటీసీ పులిగడ్డ కోటేశ్వరావును సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ, సీనియర్ నాయ కులు జేబీ శ్రీధర్‌లు శనివారం ఆత్మీయ పలకరింపు చేశారు. కోటేశ్వరరావు యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

19వ రోజు అంగన్వాడీల దీక్షలు

విశాలాంధ్ర - వేమూరు : అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరసన కార్యక్రమం శని వారానికి 19వ రోజుకు చేరాయి.ఈ సందర్భంగా వేమూరులో చేస్తున్న నిరసన దీక్షలో భాగంగా శనివారం నిలబడి ఆందోళన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన కోర్కెల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేయడం విచారకమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ ప్రాజెక్ట్ లీడర్ బసవమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - చీరాల : తోటవారిపాలెం గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రైట్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని గ్రామ పెద్దలు అన్నారు.చీరాల రైట్ నెట్వర్క్ హాస్పిటల్ సహకారంతో పోలేరమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు సాంబశివరావు,నాగూర్ బాబు,ప్రశాంత్‌లు సుమారు 107 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు.మార్చి 8వ తేది మహిళా దినోత్సవం వరకు మహిళలందరికీ రైట్ ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు,మందులపై రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. ముందుగా పోలేరమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి శివ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు,శివా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామోత్సవం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో గత 20 రోజుల నుండి పూజల అందుకున్న అయోధ్య బాల రామునికి అర్చించిన పూజాక్షతలతో కూడుకున్న కలశంతో వేకువజామున గ్రామంలో భక్తులందరూ శోభాయాత్రతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణ శ్రీనివా సాచార్యులు విశేష అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నూతనంగా అక్షతలు తయారు చేసి అర్చనలు నిర్వహించి పారాయణలు చేశారు.ఎనిమిది గ్రామాల నుండి వచ్చిన రామాలయ తీర్థక్షేత్ర ట్రస్ట్ వారు ఆయా గ్రామాలకు అక్షతలను అర్చకునిచే వారికి అందజేశారు.అనంతరం తీర్థ ప్రసాదలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా భక్తులు పాల్గొన్నారు.

రేపు స్పందన రద్దు

విశాలాంధ్ర - బాపట్ల : నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు ఎవరూ ఇతర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కి సోమవారం రావద్దని ఆయన సూచించారు. జిల్లా ప్రజలందరికీ 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలోని ప్రజలంతా ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

సమకాలిన సాంఘిక, పద్యనాటక రచనలపై రచయితల సదస్సు

విశాలాంధ్ర, తెనాలి : సమకాలీన సాంఘిక, పద్యనాటక రచనలపై రచయితల సదస్సు శనివారం కొత్తపేట, శ్రీ తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో కళల కణాచి, వేదగంగోత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు సదస్సు జరిగింది. సదస్సును ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు ప్రయోక్త, మధిర డా.నిభానుపూడి సుబ్బరాజు ప్రారంభించారు. కళలకాణాచి అధ్యక్షులు, సుప్రసిద్ధ నాటక, సినీరచయిత డా.సాయిమాధవ్ బుర్రా సమకాలీన సాంఘిక, పద్యనాటక రచనలపై కళలకాణాచి ఆలోచనా విధానాన్ని వివరించారు. పౌరాణిక, సాంఘిక నాటక, నాటికలు భవిష్యత్తులో ప్రజాదరణ పొందేందుకు రచనలు ప్రదర్శనలు ఉండాలని, నాటకరంగం దేదీప్యమానంగా వెలుగొందాలనే ఆలోచనతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సదస్సులో విశాఖకు చెందిన పద్యనాటక రచయిత డా.మీగడ రామలింగస్వామి, పద్యనాటక రచయిత, దర్శకులు వల్లేటి లక్ష్మీకులశేఖర్, సుప్రసిద్ధ నాటక రచయిత డా.దీర్ఘాశి విజయభాస్కర్, డా.కందిమళ్ళ సాంబశివరావు, టివి రచయిత బి.వి. రామారావ్, మాస్టర్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్, చేబ్రోలుకు చెందిన బి.శివకాశి, ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు సదస్సు నిర్ణయాలను వివరించారు.

'రోజీలిన్'కి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర- గుంటూరు కార్పొరేషన్: ఎడ్యుకేషన్ విభాగంలో గుంటూరు నగరంలోని సెయింట్ జోసఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్, పరిపాలనాధి కారిగా విధులు నిర్వహిస్తున్న సిస్టర్ ఎ.రోజీలిన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ చైర్మన్ అయిన డాక్టర్ జె.ఆర్.ప్రియదర్శిని పర్యవేక్షణలో 'కౌమారుల ఆరోగ్య క్షేమాభివృద్ధిలో యోగా, వ్యాయామం ల ప్రభావం" అను అంశం మీద చేసిన పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్‌ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ జి.తేరేసమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూపరాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ రోజీలిన్‌కి అభినందనలు తెలియజేశారు.

క్యాన్సర్ బాధితుడికి మాజీ ఎమ్మెల్యే తోడ్పాటు

విశాలాంధ్ర- పెదకూరపాడు : క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న పెదకూరపాడు గ్రామ స్తుడు గోగులపాటి పాపారావు కుమారుడు కన్నయ్యకు మాజీ ఎమ్మెల్యే, పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ బాసటగా నిలిచారు. చికిత్స పొందుతున్న కన్నయ్యకు వైద్య సేవల నిమిత్తం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ సూచనతో రూ.25 వేలు సమకూర్చారు. అర్తిమళ్ల రమేష్ మిత్రమండలి అర్తిమల్ల రమేష్(రూ.10 వేలు), గుడిపూడి చిన్నరాజు(రూ.10 వేలు), అంద్ర ప్రసాద్(రూ.5 వేలు), రామినేని రాజ(రూ.5 వేలు), కృష్ణంనేని చిన్న(రూ.5 వేలు) మొత్తం రూ.60 వేల నగదును శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి వెంట టీడీపీ నేతలు బెల్లంకొండ రాంగోపాల్‌రావు, గల్లా బాబురావు, భాష్యం ఆంజనే యులు, జాగర్లమూడి రఘు, వెల్లలచెరువు సురేష్, సూదిరెడ్డి నరసింహారావు, నెల్లూరి హనుమయ్య, గుడిపూడి బాబు, గోగులపాటి కామేశ్వరరావు, గోగులపాటి వెంకటేశ్వర్లు, గోగులపాటి పోలేసు, గోగులపాటి గజలయ్య తదితరులు ఉన్నారు.

బిక్షాటనతో అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు పెదకూరపాడు పురవీధుల్లో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం 19వ రోజు బిక్షాటన ద్వారా ధర్మం చేయండి తల్లి అంటూ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కొల్లి లక్ష్మీనరసమ్మ, జ్యోతి, సామ్రాజ్యంలు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని కోరారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు చేసుకుని అక్కడే తిని అక్కడే నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు సామ్రాజ్యం, వెంకాయమ్మ, స్రవంతి, నాగజ్యోతి, మేరీ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

బటన్స్ నొక్కడమే కాదు... శ్రమను గుర్తించండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత బటన్స్ నొక్కడం తప్ప శ్రమను గుర్తించలేకపోతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళగిరి నగరంలో నిరసన ప్రదర్శన శనివారం నిర్వహించారు. వేములపల్లి శ్రీకృష్ణ భవన్ నుంచి గౌతమ్ బుద్ధ రోడ్డు, తెనాలి రోడ్డు, మంగళగిరి మెయిన్ బజార్, గాలిగోపురం, హాస్పిటల్ రోడ్లు మీదగా వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌కు నిరసన ప్రదర్శన చేరుకుంది. అనంతరం జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుందరవనంగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం శ్రమించే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోక కనీస వేతనం కూడా ఇవ్వనటువంటి స్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. రకరకాల పద్ధతులలో కాంట్రాక్టులు ఇచ్చి మున్సిపల్ కార్మికులని బలిచేస్తున్నారని విమర్శించారు. తమ సమస్యలపై కార్మికులు ఉద్యమానికి పిలుపునిస్తే దానిని నీరుకార్చేందుకు మంత్రుల ఉప సంఘం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వాన్ని నమ్మి ఉద్యమాన్ని విరమిస్తే ఇచ్చిన హామీలు అమలు జరపడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, అందుకనే ఏఐటీయూసీ నాయకత్వంలో మున్సిపల్ కార్మికులు ఇతర సంఘాలను కలుపుకుని జనవరి 3 నుంచి సమ్మె బాట పట్టబోతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలని, మున్సిపల్ కార్మికులు రెండు రోజులు సమ్మె చేస్తే వీధులు ఎలా ఉంటాయో, పారిశుద్ధ్యం ఎలా ఉంటుందో అందరికి తెలిసిందేనని అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు నందం బ్రహ్మేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి నేటికీ సమస్యలు పరిష్కరించక పోగా తమ ప్రాణాలను పణంగా పెట్టి కొవిడ్ సమయంలో సేవ చేసిన కార్మికులను పట్టించు కోకపోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కార్మికులకు సరిగ్గా జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తాడిశెట్టి శ్రీనివాసరావు, హరిబాబు, దుపటి రాయుడు, ముద్రబోయిన కృష్ణ, వేల్పూరి తులసీదాస్, కురగంటి సుకన్య, వద్దంటి లక్ష్మి, గుర్రం నరసింహారావు, గోపాలరావు పాల్గొన్నారు.

క్రోడీకరించి వర్గీకరిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు : విభిన్న వర్గాల వినియోగదారులు, వారి అభిరుచులు, వారి అవసరాలను గుర్తించే క్రమంలో సమాచారాన్ని సేకరించడం... వాటిని క్రోడీకరించి వర్గీకరిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెన్నైలోని డీఎస్‌ఈజీ టెక్ మెడోస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డేటా సైంటిస్ట్ డాక్టర్ ఈడీ బూబలన్ తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఎండ్ టు ఎండ్ డేటా సైన్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను ఘనంగా ముగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డేటా సైంటిస్ట్ డాక్టర్ ఈడీబూబలన్ మాట్లాడుతూ వినియోగదారుల నుంచి సేకరించిన సమా చారాన్ని విశ్లేషించి, సూచనలు, సలహాలతో కూడిన నివేదికలు రూపొందించే డేటా సైంటిస్ట్‌లకు ఇటీవల కాలంలో డిమాండ్ విపరీతంగా పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగింపు

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి మున్సిపల్ కార్మికుల సమ్మె 5వ రోజు కూడా కొనసాగింది. ఇన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని యూనియన్ ప్రధాన కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వరరావు చెప్పారు. రిటైర్డ్ అయిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వేతనాలు పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా కాలయాపన చేస్తూ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇలాగే కొనసాగితే 21 తర్వాత సమ్మెలోకి వెళతామని చెప్పారు. మున్సిపల్ కార్మిక సంఘం తీవ్రంగా ప్రభుత్వ విధానాలను ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని లేకపోతే మాకు మరణమే శరణం అని ఉరితాళ్ళతో నిరసన కార్యక్రమం జరిగింది. కార్య క్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె కొనసాగింపు

విశాలాంధ్ర, తెనాలి : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మె శనివారం కొనసాగింది. అంగన్వాడీలు సమ్మె చేస్తున్నాగాని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. జనవరి నెలలో ఈ సమస్యను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు బాధలు అనుభవిస్తున్నారని, వారి సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు కుమారి, పావని, అంజని కుమారి, కళాధరి, ఎలిజబెత్ రాణి తదితరులు పాల్గొన్నారు.

మెగా మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెన్టీనియల్ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బ్రాడీపేటలో ఉన్న శ్రీ శారదా విద్యా నికేతన్ స్కూల్, కాలేజి సంస్థల ఏట శ్రీనివాసరావు, కాలేజీ ప్రిన్సిపల్ కోటిరత్నం, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉషా కుమారి నేతృత్వంలో శనివారం మెగా మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా రెయిన్ బో బ్లడ్ బ్యాంకు వారు సుమారు 100 మంది పేషంట్లకు రక్త పరీక్షలు, దంత పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం కొమ్మాలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు చదువు ఎంత అవసరమో ఆరోగ్యం కూడా అంతే అవసరమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని చెప్పారు. ఈ మెడికల్ క్యాంపులో ఆధునిక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్స్ డాక్టర్ శిల్పా సింధూరి, డాక్టర్ ప్రత్యూష్ , డాక్టర్ పృథ్వీ, డాక్టర్ హారిక, అయిష్మాన్ తల్లీ పిల్లల హాస్పటల్ డాక్టర్ దేవభక్తుని రాకేష్‌బాబు, క్లబ్ సభ్యులు, సెక్రటరీ మండవ రాజ్‌గోపాల్, ఏజీ మద్దినేని సుధాకర్, క్లబ్ ఏజీ ముప్పాళ్ళ సుబ్బారావు, డాక్టర్ వీరరాఘవ, సరిపూడి అనిల్, ఎం.వీరయ్య, మలినేని పెరుమాళ్, బోడపాటి ప్రభాకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జీఈఏ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేసీ రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా మహిళా విభాగం క్యాలెండర్-2024ను జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఆవిష్కరించారు. ఆ క్యాలెండర్ నందు ఉద్యోగులకు సంబందించిన సాధారణ సెలవులు, ఐచ్ఛిక సెలవులు పొందుపరచినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా పేర్కొన్నారు. సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి, సహాధ్యక్షురాలుగా హేమలత, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ రమణ, జి కోశాధికారి శేషుకుమారి, ఉపాధ్యక్షులు సంధ్యారాణి, సజని, నాగమల్లేశ్వరి, లలితకుమారి, సామ్రాజ్యం, సంయుక్త కార్యదర్శి రమణి, ఉషా, నీలిమా, లీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మాచర్ల: న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అలజళ్లకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని పట్టణ సీఐ శరత్ బాబు హెచ్చరించారు. శనివారం సీఐ శరత్ బాబు విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు క్రమశిక్షణతో జరుపుకోవాలన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో మద్యం సేవించి ఓవర్ స్పీడుతో వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇచ్చి వీధుల్లోకి పంపించడం, బైక్ హారన్లతో రోడ్లపై కనబడితే సహించేది లేదన్నారు. మైనర్లు తప్పు చేస్తే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ తప్పదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా బహిరంగ ప్రదేశాల్లో న్యూఇయర్ వేడుకలు నిర్వహించొద్దన్నారు.

గుంటూరు వెస్ట్‌లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం

మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జగనన్నసత్తా ఏంటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి విడదల రజిని పిలుపునిచ్చారు. కొరిటెపాడు ప్రధాన రహదారిలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వెస్ట్ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం సుమారు 10 డివిజన్ల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, ఆ మేరకు పార్టీ శ్రేణులమంతా కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, ఉన్నది ఒక్కటే వర్గం..అది జగనన్న వర్గం అని పేర్కొన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా పేదల ఇళ్లల్లో సంతోషపు వెలుగులు జగనన్న నింపారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో గతానికి మించి భారీ మెజారిటీతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించబోతున్నారని వెల్లడించారు. వచ్చే నెల ఒకటోతేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించ బోతున్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

బొల్లా బ్రహ్మనాయుడు..నోరు అదుపులో పెట్టుకో

- అంగన్‌వాడీలకు మద్దతు పలకటం తప్పా?
- ముప్పాళ్లపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- సీపీఐ, సీపీఎం నాయకుల ఖండన

వినుకొండలో..

మాచర్లలో..

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర సిపిఐ నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అహంకారంగా మాట్లాడిన ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ఘాటుగా విమర్శించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలిపిన ముప్పాళ్ళ నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. సిపిఎం నాయకులు సిఐటియు అధ్యక్షులు హనుమంత రెడ్డి, మాట్లాడుతూ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు తీరుపట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. వామపక్ష నాయకులను ప్రజాసంఘాలను తీవ్రంగా విమర్శించడం బూతులు తిట్టడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. బ్రహ్మానాయుడు దిష్టిబొమ్మలు తగలబెట్టిన విషయానికి ముప్పాళ్ళకి ఎలాంటి విషయం తెలియదని అది మా సిఐటియు జిల్లా నాయకత్వం జిల్లా వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు మాచర్లలో సత్తెనపల్లిలో పిడుగురాళ్లలో బ్రహ్మానాయుడు దిష్టిబొమ్మలు తగలబెట్టారని ఇది ముప్పాళ్ళకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఒక శాసనసభ్యుడిగా ఆయన అంత దూరహంకారంగా ప్రవర్తించడం సభ్య సమాజం సిగ్గుపడుతోందన్నారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు సంద్రపాటి సైదా, నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, సిపిఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మాచర్ల: నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడే సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావుపై వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనుచరులతో అనుచిత వ్యాఖ్యలు, దిష్టిబొమ్మ దగ్ధం వంటి చర్యలు దుర్మార్గమని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలని, వినుకొండలో న్యాయం కోసం రోడ్డెక్కిన అంగన్వాడీలకు ముప్పాళ్ల నాగేశ్వరరావు మద్దతు పలకటం తప్పా అని ప్రశ్నించారు. నిత్యం పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ అని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎకరం రూ.5 లక్షల విలువైన పొలాలను జగనన్న కాలనీల పేరిట రూ.35 లక్షలకు అమ్ముకొని కోట్లాది రూపాయలు కూడగట్టుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అనుచరులతో అనుచిత వ్యాఖ్యలకు పాల్పడటంలో అర్థం లేదన్నారు. ఈ పరిణామాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో సంచలనం రేపిన కిడ్నీ బాధితులకు నష్ట పరిహారం ఇప్పించటమేగాక, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటూ న్యాయపోరాటం చేసిన వ్యక్తి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అని అన్నారు. పేదల పక్షాన నిలబడి వేలాది మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించామని, మిర్చి రైతుల తరపున న్యాయపోరాటం చేసి పోరాడిన ఘనత సిపిఐదేనని అన్నారు. ఇప్పటికైనా ముప్పాళ్ల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, అనుచరులు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, త్వరలో తగిన బుద్ధి చెప్పేందుకు వినుకొండ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను తక్కువ అంచనా వేయొద్దు

విశాలాంధ్ర-గుంటూరు : దివ్యాంగులను తక్కువ అంచనా వేయరాదని, దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ తెలిపారు. శనివారం స్థానిక గుంటూరు స్వర్ణభారతి నగర్‌లోని దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణా సంస్థ 28వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ అన్ని ఉన్నవారికంటే దివ్యాంగులు ఏ మాత్రం తీసిపోరని, దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని అన్నారు. దివ్యాంగులకు కూడా ఇతరుల వలే సమానావకాశాలు కల్పించాలని, ముఖ్యంగా మెరుగైన జీవనానికి ఎంతో కీలకమైన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతిక రంగాల్లో వారికి అవకాశాలు ఉండాలని అన్నారు. దాక్షిణ్యా సంస్థ ద్వారా ఎంతో మంది వికలాంగులకు విశిష్ట సేవలందిస్తున్న టీవీరావు ఎంతో మానవత్వం కలిగిన వారని కొనియాడారు. దాక్షిణ్య సంస్థ ఫౌండర్ డాక్టర్ టీవీ రావు ప్రసంగించారు. గుంటూరు రూరల్ మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్స్‌ను, శ్రీ శారదా నికేతన్ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 15 బెంచీలను అందచేయడం జరిగింది. టోబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ విల్సన్, జనవిజ్ఞాన వేదిక చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, కార్పొరేటర్ స్మిత పద్మజ, అడకా శ్రీనివాసరావు, వికాస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శంకర రావు, మల్లేశ్వర రెడ్డి, దాక్షిణ్య జనరల్ సెక్రటరీ రాము, డైరెక్టర్ పల్లవి, ప్రిన్సిపాల్ బి.అరుణశ్రీ, బాషి, అశోక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ది.02-12-2023వ తేదీన ఇచ్చిన బహిరంగ ప్రకటనకు సవరణ

మా క్లయింట్లు అయిన **మంచికంటి సుబ్బారావు** గారి కుమారుడు **వెంకట సత్యనారాయణ**, (2) **మంచికంటి వెంకట సత్యనారాయణ** గారి కుమారుడు **వేణుగోపాల్** గారి తరపున ఇచ్చిన బహిరంగ ప్రకటనలో **మొగల్ చిన్న మహమ్మద్ ఖాశీం @ మొగలిచిన్న మోహనరావు** గారి భార్య అయిన **మొగల్ బీబీ @ మొగలి కమలామోహన్ రావు** ఆమె పిల్లలు వ్రాసి ఇచ్చిన హక్కు విడుదల **నెం.3981/2017** అని వ్రాయుటకు బదులుగా పొరపాటున **"భాగపంపిణీ దస్తావేజు నెంబరు 3981/2017"** అని వ్రాసినారు. సదరు పొర పాటును ఈ సవరణ ద్వారా తెలియజేయడమైనది.

ఉయ్యూరు బాపిరెడ్డి, ఇ.గోవరలక్ష్మీ, ఈమని అశోక్ రెడ్డి, జి.కుమారస్వామి, యల్. నాగమణి
అడ్వకేట్స్, హెడ్‌పోస్టాఫీసు ఎదురు, మంగళగిరి, సెల్: 9849531449

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ఖజానా శాఖ ఉప సంచాలకులు బి.రాజగోపాల్‌ని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు శనివారం ఆయన కార్యాలయంలో కలసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ వలసినదిగా కోరారు. వచ్చే జనవరి నెల 1వ తేదీ నుండి ఫిబ్రవరి 29, 2024 వరకు లైఫ్ సర్టిఫికెట్ల ప్రక్రియ జరుగునని తెలిపారు. జిల్లా ఖజానా కార్యాలయాలయంలో ఏ.టి.ఓ., ఎస్.టి.ఓ.లు సీనియర్ ఎక్కౌంటెంట్‌లు అందుబాటులో ఉంటారని ఏమైనా సమస్య ఉంటే తనని సంప్రతించవచ్చని పరిష్కరించ గలనని తెలిపారు. అదే విధంగా ఏ.వి.సి. ఫారం పూర్తి చేసి గజిటెడ్ అధికారి చేత ధ్రువీకరణ చేసి ఇచ్చిన యెడల, అటువంటి పెన్షనర్లతో వీడియో కాల్ ద్వారా పెన్షనర్లతో మాట్లాడి ఆమోదంచగలమని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ ట్రెజరర్ పి.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సుబ్బారావు, ఐ.సాయిబాబు, కార్యవర్గ సభ్యులు పి.మస్తాన్, నాగేశ్వరరావు, ఎం.ఎస్ నాగేంద్రరావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

పలకలూరు రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నత్తనడకన సాగుతున్న పలకలూరి రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ డిమాండ్ చేసారు. శనివారం తెలుగుయువత నేతలతో కలిసిన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ గడచిన రెండేళ్లుగా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత వివిధ రూపాల పోరాట ఫలితంగానే నరకప్రాయంగా పేరొందిన పలకలూరు రోడ్డుకు మోక్షము కలిగిందని, కాని మూడు నెలలుగా సగం రోడ్డు వేసి వదిలేశారని డివైడర్ పేరుతో పనులు నత్తనడకన సాగించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని లేకుంటే మరలా ఉద్యమబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు, గుత్తికొండ కిరణ్ యాదవ్, సాంబశివరావు, అనిల్, ఉపేంద్ర, సింగు నాగ మల్లేశ్వరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన ఎక్కడ.? : క్రాంతికుమార్

విశాలాంధ్ర- గుంటూరు కార్పొరేషన్: ఏపీలో కులగణన చేయకుండా తేదీలు మారుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నాడని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. బీసీ కులగణన చేపట్టాలని, బీసీలకు ప్రతి పార్లమెంట్‌లో మూడు స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అమరావతి రోడ్ లోని బీపీ మండల్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన అప్పుడు చేస్తాం ఇప్పుడు చేస్తాం అని టెలిఫోన్ నంబర్స్ చెప్తున్నట్లు తేదీలు చెప్తున్నారు గానీ కార్యాచరణలో ముందుకు పోవటంలేదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ కోలా అశోక్, బాదుగున్నాల శ్రీనివాస్, కొల్లూరి హనుమంతరావు, కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, ఆలా శివాజీ, మోరం సాయి, నాగరాజు, నాగూర్ వల్లి, భాస్కర్, గోపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్ వేడుకకు పోలీస్ ఆంక్షలు

విశాలాంధ్ర-గురజాల: గురజాల పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు అన్ని వర్గాలతో పాటు యువత క్రమశిక్షణతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గురజాల సిఐ బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సిఐ బాలకృష్ణ మాట్లాడుతూ గురజాలలోని ప్రధాన రహదారి మార్గాల్లో అతిగా మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇచ్చి వీధుల్లోకి పంపించడం చట్టరీత్యా తీవ్రమైన నేరంగా పరిగణిస్తామన్నారు. అట్టి వ్యక్తులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా బహిరంగ ప్రదేశాల్లో న్యూఇయర్ వేడుకలు నిర్వహించడం, కేక్ లు కట్ చేయడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదన్నారు.

LOST OF PASSPORT

I, **SHAIK RAZIA, D/o. Bakhervali,** R/o. Vijaya Syamala Residency, Ground Floor, Kola Subba Rao Street, Undavalli, Tadepalli (M), Guntur Dist., A.P. I have lost my **Original Passport bearing No. H4136659** issued **on 17-06-2009** and expiring **on 16/06/2019** and same was lost on **09-07-2023,** while I am travelling from Undavalli Centre to Vijayawada Bus Stand by City Bus. I, found that **my Original Passport was misplaced.** I, searched a lot but not found. So, I, request the General Public, If any one found my passport please inform the same in above said address.

IN THE COURT OF THE HON'BLE 2nd ADDL. DIST JUDGE: GUNTUR

I.A.No.1611/2023, I.A.No.1612/2023, I.A.No.1613/2023 and I.A.No.1614/2023 in OS No:111/2010

Between:
Onteddu Sambi Reddy and Others ... Petitioners/Plaintiffs
And
Kandimalla Venkata Rao & Others ...... Respondents/Defendants

To.
R-2:Chennupati Durga Prasada Rao, S/o.Subba Rao, R/o.Door No:9-299, JKC College Road, Guntur.

పై నెంబరు దావాలోని ఐ.ఏ. నెంబర్లు **1611/2023, 1612/2023, 1613/2023** మరియు **1614/2023**లలో 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించగను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది. 10-01-2024**కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ. గం. 10-30 ని.లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : **10-01-2024**

బి.సాంబశివరావు
పిటీషనర్స్/ వాదుల తరపు న్యాయవాది, గుంటూరు